నా నివేదికలలో నేను చూచిన ఇటువంటి అనన్య సంఘటనలు గలవు.

ఖుత్బా జుమా చివరలో హుజూర్ ఒక ప్రత్యక్ష, పరోక్ష అంత్యక్రియను ప్రకటించిరి. ప్రత్యక్ష అంత్యక్రియ గౌ॥ అన్సిసార్ అహ్మద్ అయాజ్ గారు తండ్రి డా॥ ఇఫ్తిఖార్ అహ్మద్ అయాజ్ గారిది. 28 మార్చి 2015వ తేదీన 50 సం॥ల వయసులో మృతి చెందిరి. హుజూర్ వారి సద్గుణములు, సేవలను ప్రస్తావించినారు. కీ.శే. గౌ॥ మౌలానా అతావుల్ ముజీబ్ గారి సోదరి కుమారుడు.

రెండవ అంత్యక్రియ ప్రార్థన చి॥ వసీమ్ అహ్మద్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్ విద్యార్థిది. 25 మార్చి 2015 తేదీన బియాస్ నదిలో మునిగి మృతి చెందినాడు. اناللهواناالیہ راجعون నాలుగు రోజులు నిర్విరామముగా ప్రయత్నించి అన్వేషించిన తర్వాత మునిగిన స్థలము నుండి సుమారు రెండు కిలో మీటర్ల దూరములో స్వర్గీయుని పార్థివ దేహం పాల భాగమున పడి యుండగా లభించినది. స్వర్గీయుని శరీరముపై ఎలాంటి మరక లేకుండెను, పార్థివ దేహం కూడ ఉబ్బలేదు. ఎలాంటి దుర్వాసన కూడ లేకుండెను. పోస్టుమార్టం, చట్ట పరమైన చర్యల అనంతరం అంబులెన్స్ ద్వారా పార్థివ దేహమును ఖాదియాన్ తీసుకరాగా జుహ్ర్ ప్రార్థన కంటే ముందు అక్కడే నేటికి రెండు రోజుల క్రితం అంత్యక్రియ ప్రార్థన చదువబడెను. బహిష్తి మఖ్బరహ్‌లో సమాధి చేయనైనది.

తెలంగాణా రాష్ట్రమునకు చెందిన ఈ స్వర్గీయుడు 23 ఆగస్టు 1995 తేదీన జన్మించిరి. జన్మతాః అహ్మదీయులు. వీరి తాత దేషీ బాషుమియా గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) హయాంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు హజ్రత్ సేఠ్ హసన్ అహ్మద్ అహ్మదీ (రజి) గారి ద్వారా అహ్మదియ్యత్‌ను స్వీకరించే అనుగ్రహము పొందిరి. చి॥ కీ.శే. వసీమ్ అహ్మద్ తమను తాము అంకితము చేసి 2013 సం॥లో విద్యాభ్యాసం కొరకు ఖాదియాన్ వచ్చిరి. అల్లాహ్ కృపానుసారము మంచిగా చదివే, తెలివైన విద్యార్థులలో పరగిణించబడేవారు. నిత్యం చిరునవ్వుతో యుండేవారు. సేవా గుణము కలిగి యుండిరి. వీరు వేసవి సెలవులలో స్వగృహానికి తిరిగి రాగా అహ్మదియేతర అబ్బాయిలతో సమయము గడపసాగిరి. వీరి తండ్రి గారు గతములోనే మృతి చెందిరి. వారు వీరిని చెడగొట్టుదురని వారి తల్లి ఆందోళన చెందగా ఇట్లనిరి. సమాధానముగా వసీమ్ అహ్మద్ తన తల్లితో ఇట్లనిరి. ఇప్పుడు నేను ఒక సంవత్సరం ఖాదియాన్‌లో చదివి వచ్చినాను. కనుక నేను ఆ అహ్మదియేతర మిత్రులకు జమాఅత్ ప్రచారము చేయుచున్నాను. నా వయస్కులైనందున నా మాట వింటున్నారు. వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించే అనుగ్రహము పొందుటకు మీరు దుఆ చేయగలరు. మేము తహజ్జుద్ కొరకు నిద్ర లేపుటకు వెళ్లినప్పుడు వారు ఎల్లప్పుడు ముందుగానే లేచి నమాజ్ చదువుచుండగా మేము వారిని చూచితిమని సహా విద్యార్థులు తెలిపిరి. సదా చిరునవ్వుతో సంభాషించేవారు. కీ.శే. తన వెనుక సదా అనారోగ్యముతో నుండి బలహీనమైన తన తల్లి అమ్తుల్ హాఫీజ్ గారిని, ఇద్దరు సోదరులను వీడిరి. వీరిలో ఒకరు జీవితాంకితులు ముఅల్లిమ్‌గా సేవ చేయుచున్నారు. వీరికి ఇద్దరు సోదరీమణులున్నారు. అల్లాహ్ కీ.శే. స్థాయిని పెంచుగాక! వీరి తల్లి, ఇతర బంధువులకు సహనము, ధైర్యము కలిగించుగాక! **(ఆమీన్)**

✡ ✡ ✡

---

*Summarised by: Majlis Ansarullah Bharat*
*Translated By Hafiz Syed Rasool Niyaz For Telugu Desk*
*From: Nazarath Nashr-O-Isha'ath, Qadian, Distt:Gurdaspur, Pin:143516, Punjab*